


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 300 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 3 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :300 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 3 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం
- పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు
- ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ
- ఇప్పటికే తగ్గిన కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు



పెన్ పవర్ డెస్క్:వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- మిగతా 2లో

## వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

- గురుకుల టెండర్లపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం
- గన్ పార్క్ వద్ద బహిరంగ చర్చకు కాంగ్రెస్ మంత్రుల పిలుపు
- బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను మార్గమధ్యంలో అడ్డుకున్న పోలీసులు
- ఇదంతా బిగ్ బాస్ షో అంటూ బీజేపీ నేత బండి సంజయ్ విమర్శ

- మిగతా 2లో



## అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరాయన్న గోయల్
- 99 శాతం చర్చలు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి
- టారిఫ్ ప్రయోజనాలపై చట్టపరమైన అంశమే చివరి అడ్డంకి అని వెల్లడి
- చైనా, ఆగ్నేయాసియా దేశాల కన్నా భారత్‌కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

- మిగతా 2లో



### శివరాజ్ సింగ్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా...

## ఏపీ నుంచి దేశవ్యాప్తంగా 'వీబీ జీ రామ్ జీ' పథకం ప్రారంభం

ఏపీలోని రైల్వే కోడూరు నుంచి 'వీబీ జీ రామ్ జీ' జాతీయ పథకం ప్రారంభం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా ఆవిష్కరణ
- చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచిన ఏపీ



కార్యక్రమంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

ఆంధ్రప్రదేశ్ మరో చారిత్రక ఘట్టానికి వేదికైంది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) ఏపీ నుంచే ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ బృహత్తర పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.




లబ్ధిదారులకు జాబ్ కార్డుల పంపిణీ



గీతం ఆవిష్కరణ, పోర్టల్ ప్రారంభం



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్కావారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనులకు నేతలు శ్రీకారం చుట్టారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలి పనులుగా ప్రారంభించారు. అనంతరం స్థానిక లబ్ధిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం కలిసి జాబ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ కలిసి పథకం ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పథకానికి సంబంధించిన సమాచార బుక్‌లెట్‌ను, ఇతర ప్రచురణలను విడుదల చేయగా, నేతలంతా కలిసి పథకం అధికారిక పోర్టల్‌ను ప్రారంభించారు.



## నాకు చాలా టఫ్ బాస్ ఉన్నారు

### శ్రీసిటీ వర్సిటీ ప్రారంభోత్సవంలో నారా లోకేశ్

- శ్రీసిటీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ఉద్ఘాటన
- వర్సిటీ ద్వారా 75 వేల ఉద్యోగాలను సృష్టిస్తామని వెల్లడి
- పెట్టుబడిదారులకు 3ూ మోడల్‌తో పూర్తి భరోసా ఇస్తున్నామని వివరణ
- ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త సీఎం టార్గెట్ అని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:తమ ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా కఠినమైన బాస్ (టఫ్ బాస్) అని, ఆయన కన్న కలలను సాకారం చేసేందుకు తమను నిరంతరం పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలన్న బలమైన ఆకాంక్షతో ఆయన పనిచేస్తున్నారని, అందుకు అనుగుణంగా తామంతా అదే వేగంతో పనిచేయాల్సి వస్తోందని అన్నారు.

- మిగతా 2లో

## నేను చదివిన ఆర్థికశాస్త్రం కంటే సమాజమే ఎక్కువ నేర్పింది: సీఎం చంద్రబాబు


- ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ కెపాసిటీ బిల్డింగ్‌పై తిరుపతిలో వర్క్ షాప్
- ప్రజల జీవితాల్లో మార్పే అభివృద్ధికి అసలైన కొలమానం అని చంద్రబాబు స్పష్టీకరణ
- అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటన
- ఏపీ ప్రభుత్వ విధానాలను ప్రశంసించిన కేంద్ర ఆర్థిక సలహాదారులు

- మిగతా 2లో

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... ఉత్తరాంధ్రకు వర్షసూచన

- రానున్న 2-3 రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా
- తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు
- పలు జిల్లాలకు వర్ష సూచన జారీ

- మిగతా 2లో



## క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

- ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- పోలీసు వేధింపుల వల్లే క్రాంతి మృతి చెందాడని ఆరోపణ
- సీఎం రక్షణ వల్లే దోషులు తప్పించుకుంటున్నారని జగన్ విమర్శ
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామని హామీ

పెన్ పవర్ డెస్క్:విజయవాడలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు క్రాంతి కుమార్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ గురువారం పరామర్శించారు. క్రాంతి కుమార్ భార్య, పిల్లలు, తండ్రిని ఓదార్చిన జగన్, వారికి న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందని భరోసా ఇచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్.. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందనడానికి

- మిగతా 2లో



## ఏపీకి నేను మేనమామను... మేనమామ ఎప్పుడూ ఉత్త చేతులతో రాడు

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

- చంద్రబాబు, పవన్‌తో కలిసి వీబీ జీ రామ్ జీ పథకాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి
- రాష్ట్రానికి 74,212 పక్కా ఇళ్లు, రోడ్లకు రూ.422 కోట్లు ప్రకటించిన చౌహాన్
- వీబీ జీ రామ్ జీ కింద ఏపీకి 9 నెలల్లో రూ.7,700 కోట్లు విడుదల చేస్తామని హామీ
- మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద తోతాపురి మామిడి కొనుగోలుకు అంగీకారం

- మిగతా 2లో



## రాజకీయాల్లోకి స్టార్ హీరో సూర్య.. నిజమెంత?



- స్టార్ హీరో సూర్య రాజకీయ ప్రవేశంపై జోరుగా ప్రచారం
- అభిమాన సంఘం ప్రతినిధి వ్యాఖ్యలతో మొదలైన ఊహాగానాలు
- సోషల్ మీడియాలో వైరల్ అయిన వార్తలను ఖండించిన సూర్య టీమ్
- ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని స్పష్టీకరణ
- సేవా కార్యక్రమాలకు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడి

2లో

## అమరావతిపై జగన్ మరో డ్రామా.. రాష్ట్ర భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు



పెన్ పవర్ డెస్క్:అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా గందరగోళంగా ఉన్నాయని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. ఒకప్పుడు అమరావతికి మద్దతు తెలిపిన జగన్, తర్వాత

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# బీజేపీలో నెక్స్ జన్ లీడర్ షిప్...

భారతీయ జనతా పార్టీ లో ఊహించని రీతిలో సమూల ప్రక్షాళనకు తెరలేచింది. కేవలం కేంద్ర మంత్రివర్గంలోనే కాదు.. అటు పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ పెను మార్పులు తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ద్వయం గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోదీ, అమిత్ షాల తర్వాత ఢిల్లీ బీజేపీలో అత్యంత శక్తివంతమైన చక్రం తిప్పుతున్న జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, టికెట్ల కేటాయింపులను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాతృ సంస్థకు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.బీఎల్ సంతోష్ ను మార్చడం కేవలం ఒక వ్యక్తిని మార్చడం కాదు, ఇది రాబోయే 15-20 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీ వేస్తున్న ఒక చారిత్రాత్మక అడుగు. ప్రస్తుతం 70 ఏళ్ల వయస్సుకు చేరువవుతున్న సీనియర్ నేతల స్థానంలో, సాంకేతికతపై పట్టు ఉండి, మారుతున్న యువ భారతదేశ ఓటర్ల నాడిని పట్టుకోగల నెక్స్ట్ జనరేషన్ లీడర్లను కీలక స్థానాల్లో కూర్చోబెట్టాలని మోదీ-షా భావిస్తున్నారు. పార్టీని తదుపరి తరానికి సజావుగా పాస్ చేసే ప్రక్రియలో భాగంగానే ఈ సంస్థాగత శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కోటా నుండి వచ్చి బీజేపీ జాతీయ సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బీఎల్ సంతోష్.. పార్టీలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అయితే, గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో యడియూరప్ప లాంటి మాస్ లీడర్లను కాదని ఆయన అనుసరించిన కొన్ని క్షేత్రస్థాయి వ్యూహాలు పార్టీని ఘోరంగా దెబ్బతీశాయనే అసంతృప్తి అధిష్ఠానంలో బలంగా నాటుకుపోయింది. సౌత్ ఇండియాలో బిగ్గెస్ట్ గేట్‌వే అయిన కర్ణాటకను చేజార్చుకోవడం, అలాగే కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో టికెట్ల పంపిణీలో లోపాలు ఉండటం వల్లే పార్టీ ఆశించిన మెజారిటీని సొంతంగా సాధించలేకపోయిందనే ఇంటెలిజెన్స్ నివేదికలు మోదీ-షాలకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌లో సరికొత్త రక్తాన్ని ఎక్కించక తప్పదని ఢిల్లీ పెద్దలు డిసైడ్ అయ్యారు. బీజేపీ లేదా సంఘ్ పరివార్ వ్యూహాల్లో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి అత్యంత శక్తివంతమైనది. ఈ స్థానంలో ఉన్న వ్యక్తి నేరుగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి, బీజేపీ అధినాయకత్వానికి మధ్య ఒక బలమైన వంతెనలా పనిచేస్తారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి కంటే కూడా అంతర్గత నియామకాలు, క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల నివేదికలపై ఈ పదవిలో ఉన్న వ్యక్తికే ఎక్కువ పట్టు ఉంటుంది. గతంలో కుశభావ్ ఠాక్రే, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా, ఆ తర్వాత సంజయ్ జోషి, రామ్ లాల్ వంటి దిగ్గజాలు పనిచేసిన ఈ స్థానంలో మార్పు జరుగుతోందంటే.. పార్టీ సిద్ధాంత పరంగా, శైలి పరంగా చాలా పెద్ద మలుపు తిరగబోతోందని అర్థం. ఇటీవలి కాలంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ తదితర ప్రముఖులు చేసిన కొన్ని వ్యాఖ్యలు, బీజేపీ అంతర్గత అంశాలపై విమర్శలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు , బీజేపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. బీఎల్ సంతోష్ హయాంలో సంఘ్‌కు, పార్టీకి మధ్య ఒక విధమైన కోల్డ్ వార్ నడిచిందనే ప్రచారం కూడా ఉంది. ఇప్పుడు సంతోష్‌ను తిరిగి ఆర్ఎస్ఎస్‌కు పంపి, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యుడైన సరికొత్త, సౌమ్యుడైన వ్యూహకర్తను ఆ స్థానంలో పెట్టడం ద్వారా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను మళ్లీ ఎన్నికల పోరాటాల్లో యాక్టివ్ చేయాలని మోదీ భావిస్తున్నారు. మొత్తానికి మోదీ 3.0 ప్రభుత్వ హయాంలో అటు కేబినెట్, ఇటు పార్టీ ఐడెంటిటీని పూర్తిగా మార్చేసే లాంగ్ టర్మ్ ప్లాన్ అమలవుతోంది కీలకమైన ప్రధాన కార్యదర్శుల మార్పుల ద్వారా సరికొత్త టీమ్ మోదీ రూపుదిద్దుకోనుంది. పాత సంకెళ్లను తెంచుకుని, కేవలం పనితీరు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ చేయబోతున్న ఈ మహా ప్రక్షాళన.. మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా ఒక పెద్ద సంకేతాన్ని పంపుతోంది.

# క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

- మొదటి పేజి తరువాయి

క్రాంతి కుమార్ ఆత్మహత్యే నిదర్శనమని అన్నారు. "ఆత్మహత్య చేసుకునే ముందు క్రాంతి కుమార్ స్వయంగా సెల్ఫీ వీడియో తీసి, సీఐ నాగరాజు, ఇతర పోలీసుల వేధింపుల గురించి వివరించారు. అయినా ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోలేదు" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎనిమిదేళ్ల క్రితం నమోదైన చిన్న కేసుల కోసం గత మూడు నెలలుగా రోజూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేధించడం వల్లే అతను ప్రాణాలు తీసుకున్నాడని ఆరోపించారు.ముఖ్యమంత్రి నివాసానికి, డీజీపీ, హోంమంత్రి కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగిందని జగన్ అన్నారు. "సీఐని కమిషనర్, కమిషనర్‌ను డీజీపీ, డీజీపీని ముఖ్యమంత్రి కాపాడుతున్నారు. ఇది ఒక ప్రొటెక్షన్ రాకెట్‌లా నడుస్తోంది" అని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయకపోవడం దారుణమన్నారు. క్రాంతి కుమార్ కుటుంబానికి న్యాయపరమైన సహాయంతో సహా అన్ని విధాలా అండగా ఉంటామని జగన్ స్పష్టం చేశారు.

# రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- మొదటి పేజి తరువాయి

ఉందని ఆయన గురువారం వెల్లడించారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు.

గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం, పొరుగు దేశాల్లో 35 శాతం వరకు పెరిగాయని మంత్రి గుర్తు చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, డీజిల్ ధర రూ. 95.20 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## అమరావతిపై జగన్ మరో డ్రామా.. రాష్ట్ర భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

- మొదటి పేజి తరువాయి

మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు 'మావిగన్' పేరుతో మరో కొత్త నినాదం తీసుకురావడం ప్రజలను అయోమయంలోకి నెట్టే ప్రయత్నమేనని ఆరోపించారు. అభివృద్ధికి, విధ్వంస రాజకీయాలకు మధ్యే అసలు పోటీ జరుగుతోందన్నారు.అమరావతిలో ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని సోమిరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో పాటు జాతీయ బ్యాంకులు, విద్యాసంస్థలు, ప్రైవేట్ కంపెనీలు అక్కడ ఏర్పాటవుతున్నాయని చెప్పారు. క్వాంటమ్ వ్యాలీ, ఏఐ యూనివర్సిటీ, ఎన్ఐడీ, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు అమరావతికి వస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో రాజధానిపై అనిశ్చితి సృష్టించడం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమన్నారు.అమరావతి కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చి త్యాగాలు చేశారని సోమిరెడ్డి అన్నారు. ప్రస్తుతం రూ.57,821 కోట్ల విలువైన 97 అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమరావతి కేవలం నగరం కాదని, ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్ష అని చెప్పారు. ప్రజల ఆస్తులు, రైతుల భవిష్యత్తును దెబ్బతీసేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని జగన్‌ను హెచ్చరించారు.చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపైనే దృష్టి పెట్టిందని సోమిరెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, మంత్రి లోకేశ్ పెట్టుబడులు తీసుకురావడానికి ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్నారని చెప్పారు. గతంలో మూడు రాజధానుల ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారని, ఇప్పుడు కొత్త నినాదాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఫలించవని వ్యాఖ్యానించారు. రాష్ట్ర భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

# నేను చదివిన ఆర్థికశాస్త్రం కంటే సమాజమే ఎక్కువ నేర్పింది

తాను ఆర్థిక శాస్త్రం చదివినప్పటికీ, పుస్తకాల కంటే సమాజం, ప్రజల నుంచే ఎక్కువ నేర్చుకున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్థిక వృద్ధి గణాంకాలు పెరగడం మాత్రమే కాకుండా, ఆ వృద్ధి పేదల జీవితాల్లో ఎంత మార్పు తీసుకొస్తోందన్నదే ప్రభుత్వానికి అసలైన కొలమానమని స్పష్టం చేశారు. డేటా ఆధారిత పాలన, సమర్థవంతమైన పరిపాలన ద్వారానే రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలమని ఆయన పేర్కొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న 'ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ కెపాసిటీ బిల్డింగ్' రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పేదల జీవితాల్లో మార్పు కోసమే పాలన**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జీఎస్‌డీపీ, సీఏజీఆర్ వంటి ఆర్థిక సూచికలను విశ్లేషిస్తూనే, వాటి ఫలాలు ప్రజల జీవన ప్రమాణాలను ఎలా మెరుగుపరుస్తున్నాయో చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటీవలే గూడూరులో తాను పెన్షన్ పంపిణీ చేసిన తులశమ్మ, పద్మమ్మ కుటుంబాల స్థితిగతులను ఉదాహరణగా చూపుతూ, ప్రభుత్వ పథకాలు వారి జీవితాల్లో తెచ్చిన మార్పును సవివరంగా తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డ్వాక్రా రుణాల ద్వారా ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎలా నిలదొక్కుకుంటున్నాయో వివరించారు.

**దార్శనికతతో ముందుకు..**

దేశంలోనే తొలిసారిగా విజన్-2020 రూపొందించినప్పుడు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నామని, కానీ భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి పనిచేశామని గుర్తు చేశారు. ఐటీ విప్లవం ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చి, సేవల రంగంలో అపార అవకాశాలు సృష్టిస్తుందని అప్పుడే విశ్వసించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కూడా దేశానికి ఒక విజన్ డాక్యుమెంట్ అవసరమని బలంగా నమ్మారని చెప్పారు. ప్రస్తుత యుగంలో డేటానే అసలైన సంపద అని, భవిష్యత్ మొత్తం డేటా ఆధారిత నిర్ణయాలపైనే నడుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**టెక్నాలజీతో పారదర్శక పాలన**

ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందించడంతో పాటు, రాష్ట్రంలో సంపద సృష్టించేందుకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం కూడా అంతే కీలకమని చంద్రబాబు అన్నారు. అందుకే స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖలన్నింటి సమాచారాన్ని ఒకే వేదికపైకి తెచ్చేందుకు 'డేటా లేక్' రూపొందిస్తున్నామని, ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు హెల్త్ రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసే 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తున్నామని తెలిపారు. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు, సమాజం ద్వారా ఎదిగిన వారు తిరిగి సమాజానికి సేవ చేసేలా ప్రోత్సహించేందుకు 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.

**అమరావతిలో క్వాంటం కంప్యూటర్**

అనంతరం సభికులతో జరిగిన ముఖాముఖిలో సీఎం మాట్లాడుతూ.. తాను త్వరగా సంతృప్తి చెందే వ్యక్తిని కాదని, సంతృప్తి చెందితే అక్కడితో ఆగిపోతామని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కొత్త విధానాలు, సాంకేతికతను అన్వేషిస్తూనే ఉండాలని సూచించారు. "దేశం నాకేమిచ్చిందని కాకుండా, దేశానికి మనమేం చేశామని ఆలోచించాలి" అని యువతకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఒక కీలక ప్రకటన చేస్తూ, త్వరలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటర్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని, భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్లను తయారు చేసే సామర్థ్యాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఏపీ విధానాలపై నిపుణుల ప్రశంసలు**

ఈ వర్క్‌షాప్‌లో భాగంగా జరిగిన ప్యానెల్ చర్చను ముఖ్యమంత్రి సభికుల మధ్య కూర్చొని ఆసక్తిగా తిలకించారు. ఈ చర్చలో పాల్గొన్న కేంద్ర స్టాటస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ సౌరభ్ గార్గ్, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ వి. అనంత నాగేశ్వరన్, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ ఆర్. బాలసుబ్రహ్మణ్యం, ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ తదితరులు ఏపీ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. నియోజకవర్గాల వారీ విజన్ ప్లాన్, పీ4 కార్యక్రమం, గ్రామస్థాయిలో డేటా సేకరణ వంటివి దేశంలోనే వినూత్నమైనవని, వీటిని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...

# ఉత్తరాంధ్రకు వర్షసూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని హెచ్చరించింది.వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఒడిశా-బెంగాల్ తీర ప్రాంతాల్లో ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉంది. ఇది రానున్న రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొన్నారు. (జూలై 3) శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అల్పపీడన కదలికలను నిరంతరం గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని తెలిపారు.

# ఏపీకి నేను మేనమామను... మేనమామ ఎప్పుడూ ఉత్త చేతులతో రాడు

ఆంధ్రప్రదేశ్‌కు తాను మేనమామ లాంటి వాడినని, మేనమామ ఎప్పుడూ ఖాళీ చేతులతో రాడని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. తనను మధ్యప్రదేశ్‌లో ప్రజలంతా ఆప్యాయంగా 'మామాజీ' అని పిలుస్తారని, ఇప్పుడు ఏపీ ప్రజలకు కూడా తాను మేనమామనే అయ్యానని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి వరాల జల్లు కురిపిస్తూ, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద 74,212 పక్కా ఇళ్లు, గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.422 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేశారు. తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ)ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి శివరాజ్ సింగ్ చౌహాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం ఈ పథకం కింద రూ.7.5 లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే 9 నెలల కాలానికి గాను ఈ పథకం కింద ఏపీకి రూ.7,700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సభలే తమకు అవసరమైన పనులను ఎంపిక చేసుకుని అమలు చేసే అధికారం ఈ పథకం కల్పిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా రైతుల కోసం మరో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని రైతుల నుంచి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 2,16,250 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కేంద్రం కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కూడా ఆయన ముఖ్యమంత్రికి అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ఎట్టిపరిస్థితుల్లోనూ చేయి విడిచిపెట్టే ప్రసక్తే లేదని చౌహాన్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ

పుట్టినరోజున ఒక మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేశ్ పాశ్వాన్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది.ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క కీలక అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో ప్రాంతీయ పోటీదారుల కంటే భారత్‌కు విశేష ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.గురువారం ఢిల్లీలో నిర్వహించిన 'ఇండో-జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్' కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ అత్యంత న్యాయబద్ధంగా, సమతుల్యంగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, భారత్‌కు సుంకాల పరంగా లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రస్తుతం మిగిలి ఉన్న ఆ ఒక శాతం అడ్డంకి అని ఆయన వివరించారు. తయారీ రంగంలో ప్రధాన పోటీదారులైన చైనా, ఆగ్నేయాసియా దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రాధాన్యత లభించాలని కోరుతున్నామని, దీనిపై అమెరికా సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చురుగ్గా కృషి చేస్తోందని తెలిపారు. 2025 ప్రారంభంలో ఈ సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాను ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సైతం ఈ ఒప్పందం తుది దశకు చేరుకుందని, కేవలం ఒక శాతం మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇటీవల వ్యాఖ్యానించారు. జూలై 24న అమెరికా తాత్కాలిక టారిఫ్ చర్యల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆలోపే తొలి విడత ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## రాజకీయాల్లోకి స్టార్ హీరో సూర్య.. నిజమెంత?

తమిళనాడు రాజకీయాల్లో సినీ గ్లామర్ మరోసారి చర్చనీయాంశమైంది. నటుడు విజయ్ దళపతి పొలిటికల్ ఎంట్రీతో విజయవంతం కావడంతో ఇతర స్టార్ హీరోల రాజకీయ ప్రవేశంపై తరచూ ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో స్టార్ హీరో సూర్య త్వరలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారంటూ వచ్చిన వార్తలు కోలీవుడ్ వర్గాల్లో కలకలం రేపాయి. సోషల్ మీడియాలో ఈ ప్రచారం జోరుగా సాగడంతో దీనిపై సూర్య టీమ్ అధికారికంగా స్పందించి పూర్తి స్పష్టత ఇచ్చింది.

**అభిమాన సంఘం నేత వ్యాఖ్యలతోనే..**

సూర్య ఎన్నో ఏళ్లుగా 'అగరం ఫౌండేషన్' ద్వారా విద్యార్థులకు, పేదలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన అభిమాన సంఘాలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాయి. ఇటీవల చెన్నైలో జరిగిన 'సూర్య అఖిల భారత అభిమానుల పరిరక్షణ సంఘం' సమావేశంలో సంఘ ప్రతినిధి ఆర్. వీరమణి మాట్లాడుతూ భవిష్యత్తులో సూర్య రాజకీయాల్లోకి రావడం ఖాయమనే అర్థం వచ్చేలా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆధారం చేసుకుని కొన్ని తమిళ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించడంతో సూర్య రాజకీయ అరంగేట్రం వార్త వేగంగా వైరల్ అయింది. విజయ్ తరహాలోనే సూర్య కూడా ప్రజాసేవ నుంచి రాజకీయాల్లోకి వస్తున్నారని అభిమానులు అంచనా వేశారు.

**పుకార్లకు తెరదించిన సూర్య టీమ్**

ఈ ప్రచారం ఊపందుకోవడంతో సూర్య టీమ్ వెంటనే రంగంలోకి దిగింది. సూర్యకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన ప్రస్తుతానికి ఎంతమాత్రం లేదని స్పష్టం చేసింది. అభిమాన సంఘం సమావేశంలో వీరమణి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, వాటితో సూర్యకు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. సూర్య నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని, సమాజానికి మేలు చేయాలనే స్వచ్ఛమైన ఆశయంతోనే 'అగరం ఫౌండేషన్' ద్వారా విద్యార్థుల ఉన్నత చదువులకు సహాయం చేస్తున్నారని వివరించింది. కేవలం సామాజిక బాధ్యతతోనే ఆయన ఈ కార్యక్రమాలు చేపడుతున్నారని, వాటికి రాజకీయ రంగు పులమడం సరికాదని హితవు పలికింది. ఈ ప్రకటనతో సూర్య రాజకీయ ప్రవేశంపై జరుగుతున్న ప్రచారానికి ప్రస్తుతానికి తెరపడినట్లయింది.

## నాకు చాలా టఫ్ బాస్ ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

గురువారం తిరుపతి జిల్లా శ్రీసిటీలో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని (ఎస్ఐయూ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను వివరించారు.

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలకు చేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "దేశ ఆర్థికాభివృద్ధిలో మన రాష్ట్రం ముందుండాలి. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 220 బిలియన్ డాలర్లుగా ఉంది. దీనిని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని కృతనిశ్చయంతో ఉన్నాం" అని ఆయన ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వస్తున్న నూతన విద్యా విధానం, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్ వంటి కార్యక్రమాలు దేశ విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకొస్తున్నాయని కొనియాడారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా రాష్ట్రాలను ప్రోత్సహిస్తున్నారని, ఒక రాష్ట్రం మంచి పని చేస్తే మిగతా రాష్ట్రాలు పోటీపడతాయని ఆయన నమ్ముతారని లోకేశ్ తెలిపారు.

**ఏపీ యువతకు వరం శ్రీసిటీ యూనివర్సిటీ**

శ్రీసిటీలో ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులు శ్రీని రాజు, రవీంద్ర సన్నారెడ్డిలను లోకేష్ అభినందించారు. ఇది కేవలం ఒక యూనివర్సిటీ ప్రారంభోత్సవం కాదని, ఉన్నత విద్యపై సరికొత్త ఆలోచనా విధానానికి పునాది అని అభివర్ణించారు.

"ఒక ఐడియాను వాస్తవరూపంలోకి తెచ్చిన శ్రీని రాజు గారికి నా అభినందనలు. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు ఒక పెద్ద గిఫ్ట్. ప్రస్తుతం 5,000 మంది విద్యార్థులతో ప్రారంభమవుతున్నా, భవిష్యత్తులో ఈ సంఖ్య కొన్ని రెట్లు పెరుగుతుందన్న నమ్మకం నాకుంది" అని ఆయన అన్నారు. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాకుండా, సమాజంలో ఎలాంటి మార్పు తీసుకొస్తున్నామనే దానిపైనే యూనివర్సిటీల విలువ ఆధారపడి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**విద్యారంగంలో వినూత్న సంస్కరణలు**

భారతదేశంలో ఉన్నత విద్యలో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కి చెప్పారు. శ్రీసిటీ యూనివర్సిటీలో ప్రవేశపెట్టిన 'వర్క్-స్టడీ' మోడల్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనిని తాను 'లెగ్' మోడల్ అని పిలుస్తానని, అంటే నేర్చుకుంటూ, సంపాదిస్తూ, పట్టభద్రులు కావడమని వివరించారు.

"డిగ్రీ రాగానే చదువు ఆగిపోకూడదు. జీవితాంతం నేర్చుకోవడం అక్కడే మొదలవుతుంది. ఈ లెగ్ మోడల్ మన విద్యా వ్యవస్థ రూపురేఖలనే మార్చేస్తుంది" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులను కేవలం పట్టభద్రులుగా కాకుండా, సమస్యలను పరిష్కరించేవారిగా, నిరంతర అభ్యాసకులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

# ముగిసిన సమ్మర్ క్యాంప్

**విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసిన అంజనీ వాయుపుత్ర కిక్ బాక్సింగ్ సభ్యులు**



**విశాఖతూర్పు,పెన్ పవర్, జులై 2:** సత్ఫలితాలను ఇస్తున్న సమ్మర్ సమ్మర్ క్యాంపు, విద్యార్థులలో మ రక్షణ ధైర్యసాహసాలకు పునాదులు వేస్తున్న అంజనీవాయుపుత్ర కేక్ బాక్సింగ్ సభ్యులు. ప్రతిఏటా నిర్వహించే వేసవి క్రీడల ప్రత్యేక తరగతులకు యువ యువతీ విద్యార్థులు మొక్కుగా చూపుతున్నారు. శరీర దారుఢ్యం, విద్యార్థులు ఆత్మ రక్షణకు మానసిక స్థైర్యానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని. విద్యతోపాటు మానసిక ఉల్లాసానికి క్రమశిక్షణకు ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఆరిలోవ స్కిల్ డెవలప్మెంట్ గ్రౌండ్లో సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి సహకరిస్తూ విద్యార్థులకు నిర్వాహకులు అంజనీ వాయు పుత్ర కిక్ బాక్సింగ్ సభ్యులకు జీవీఎంసీ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్రావు. టిడిపి నాయకులు ఎల్లమిల్లి సురేష్. చేతుల మీదగా ప్రశంసా పత్రాలు మరియు టీ షర్ట్స్ వారికి అందజేశారు. డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, కిక్ బాక్సింగ్ కోచ్ సి. హెచ్ అనిల్ కుమార్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# తోటగరువు జిల్లా పరిషత ఉన్నత పాఠశాల"ప్లస్"





- విద్యార్థుల చిరకాల కోరిక నెరవేరిన వేళ విద్యార్థులలో ఆనందం
- 2026 - 27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరపు తరగతులు ప్రారంభించిన
- తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి
- ఆర్ జె డి ఆఫ్ స్కూల్స్ అండ్ ఎడ్యుకేషన్ జోన్ 1 విజయ్ భాస్కర్
- హర్షం వ్యక్తం చేసిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జులై 2 :** విద్యార్థుల భవిష్యత్తు తరాల అభ్యున్నతి కోసం, ఉన్నత చదువుల పునాదుల కోసం ప్రాథమిక దశ నుండి జూనియర్ కాలేజీ కై ఏళ్ల తరబడి చేసిన ప్రయత్నాలకు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో పునాది పడింది. ఆరిలోవ తోటగరువు 1995 నుండి ప్రాథమిక పాఠశాల, అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదిగి 2019 నుండి జూనియర్ కాలేజీ అనుమతుల కోసం అనేకసార్లు ప్రయత్నించి కూటమి ప్రభుత్వంతో అది సాధ్యమైందని,ఎమ్మెల్యే వెలగపూడి ప్రయత్నం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనుమతులు ఇవ్వడంతో స్థానిక ప్రజల చిరకాల కోరిక,కల నెరవేరిందని,టిడిపి మాజీ కార్పొరేటర్ ఒమ్మి, సన్యాసిరావు ఆనందం వ్యక్తం చేస్తూ,స్థానిక ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఆరిలోవ తోటగరువు ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం బడి పిలుస్తుంది పేరుతో 2026 -27 విద్యా సంవత్సరం నకు గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించి, ఎంపీసీ బైపీసీ గ్రూపులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల "ప్లస్" నామకరణతో రాష్ట్రంలో రెండవ "ప్లస్" కాలేజీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ జోన్ 1 విజయ్ భాస్కర్.

ఈ సందర్భంగా ఆర్ జె డి మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం వందల మంది టెన్త్ క్లాస్ విద్యార్థులు పాసై బయటికి వెళ్తున్నారనీ, ఎంతో కాలంగా జూనియర్ కాలేజీ కోసం ఎదురుచూస్తున్న తోట గరువు జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల "ప్లస్" రాష్ట్రంలోనే రెండోవ కాలేజీ అని,ఎమ్మెల్యే కృషితో వెనువెంటనే ఫైనాన్స్ క్లియరెన్స్ వచ్చి,ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్, మంజూరు చేయడం జరిగిందని,ఇక నుంచి పాఠశాల పేరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ అంటే ఇక్కడ మనకి ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపిసి గ్రూపుల్ని సాంక్షన్ చేస్తూ జీవో విడుదలవడం జరిగిందనీ అన్నారు.,ఎంతో మంది మధ్యతరగతి విద్యార్థులకు అలాగే దిగువ మధ్యతరగతి చాలామంది విద్యార్థులు ఎంపీసీ చదువుకోటానికి ఇక్కడ అవకాశం వారు కల్పించారు..ఎంపీసీ బైపీసీ బోధించే ఉపాధ్యాయులు కూడా కౌన్సిలింగ్ ద్వారా వెనువెంటనే ఇవ్వటం జరుగుతుందను తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్రంలో హై స్కూల్ ప్లస్ కాలేజీ గా తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" ప్లస్" మంజూరు చేశారని,హై స్కూల్ ప్లస్ అంటే జూనియర్ కాలేజ్ ఎంపీసీ బైపిసి గ్రూపులు తో పర్మిషన్ ఇవ్వడం జరిగింది

కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సర్వేయకంగా జరుగుతుందని,గత రెండేళ్ల పాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారాని, ముడసర్లోవ సమీపంలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణం తో యువతకు ఉద్యోగ కల్పన జరుగుతుందని,రాబోయే రోజులలో ప్రజా సంక్షేమ దిశగా అడుగులు వేయనున్నామని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి ఉపాధ్యాయులకు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

తోటగరువు,పెద్దగదిలి,చిన్న గదిలి,ఆరిలోవ కాలనీ బాలాజీ నగర్ హనుమంతవాక పరిసర ప్రాంతాల విద్యార్థులు జూనియర్ కాలేజీ చదువుల కోసం నగరానికి తరలి వెళ్తున్నారని, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు కట్టుకునే స్థితి లేక విద్యను మధ్యలోనే ఆపివేస్తున్నారని అలాంటి వారికి తోటగరువు జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల ను"ప్లస్" పేరుతో నూతన అధ్యాయానికి తెరలేపిన యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారాయణ లోకేష్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు, ఉన్నత అధికారులకు నియోజకవర్గ ప్రజల తరఫున విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని 9 వ వార్డుటిడిపి ఇంచార్జ్ బుడుమూరు గోవింద్. తెలిపారు. కార్యక్రమంలో డి ఇ ఓ. పాఠశాల ఉపాధ్యాయులు. 13వ వార్డు మాజీ కార్పొరేటర్. కెల్లా సునీత సత్యనారాయణ..10 11 12 13 వార్డుల టిడిపి అధ్యక్షులు వార్డు ఇన్చార్జులు. ఒమ్మి అప్పలరాజు. ముగడ రాజారావు. గంగరాజు క్యాటరింగ్ రాజు. గాడి సత్యం. ఏడువాక సన్యాసిరావు పోత్రకొండ ధర్మారావు. తురకపూడి బాలస్వామి. మజ్జిరమణి. మద్దిల రాజేష్. పార్టీ నాయకులు కార్యకర్తలు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టిన తర్వాత అభివృద్ధి చెందింది

సుమారు 45 50 కోట్లు రూపాయలతో ఉద్యోగాలు చేసుకుని ఉండే పేద మధ్యతరగతి వారికి కేంద్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు మంజూరు చేసింది అలాగే మన 13వ వార్డులో సిటీ పక్కన 14 కోట్లు పెట్టి కిలో ఇండియా ఇంకా రెండు మూడు నెలల్లో క్రీడలు ప్రార్థించాలి కూడా త్వరలో శంకుస్థాపన చేస్తాను మీ అందరికీ తెలియజేసుకుంటున్నాం

ఎంపీ గారు వచ్చి దాన్ని ప్రారంభిస్తారు ఐదు రూములు ఆగిపోయింది అందుకని చెప్పి మీరందరూ కూడా విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకొన





## రహదారిలేక గిరి ప్రజలు తీవ్ర ఇక్కట్లు

- సుమారు 7 కిలో మీటర్లు కాలినడకతో అవస్థలు.
- బుడపనస, గొబ్బరిపడ, నువ్వగూడ గ్రామాల ప్రజల రహదారి కష్టాలు వర్ణనతీతం.
- అనారోగ్యం వస్తె ఆసుపత్రికి తరలించుటకు డోలీ మోతలే శరణ్యం.
- పీఎం జన్మన్ గృహ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణా సామగ్రిలు తరలించుటకు నానావస్థలు.
- గిరిజన సంఘం అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 02** స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ళైనా రహదారి సౌకర్యాలులేక గిరిజన ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రధాన రహదారి నుండి సుమారు 7 కిలోమీటర్లు కాలినడకపై ఆయా గ్రామాలలో రాక పోకలు కొనసాగిస్తూ గిరి ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణనతీతం. ఆయా గ్రామాల ప్రజలు గురువారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, రంగభయలు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బుడపనస, గొబ్బరిపడ, నువ్వగూడ ఇతర పివిటిజి గ్రామాలో ఆదివాసీలు సుమారుగా 7 కిలో మీటర్లు చాలా ఎత్తైన అడవుల నుండి నిత్యావసర సరుకులకు, ఆరోగ్య అత్యవసర సేవలకు వెళ్ళాలంటే ఘాటి ఎక్కవలసిందే. లక్ష్మీపురంలో జరిగే బుధవారం వారపు సంత చేసి ఆయా గ్రామాల ప్రజలు వెళుతున్న దృశ్యం అందరినీ కదిలించింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్ళైనా కూడా ఆదివాసీలకు ప్రభుత్వం రహదారి సౌకర్యం కల్పించలేక పోయిందని, అందుకు ప్రభుత్వం స్పందించి పీఎం జన్ మన్ ద్వారా మంజూరు అయిన రోడ్డును నిర్మించాలని, ఫారెస్ట్ అధికారుల అనుమతి నిరాకరణతో ఆగి ఉన్న రోడ్డును వెంటనే అనుమతులు క్లియరెన్స్ చేసి రోడ్డు పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం బుడపనస గ్రామస్తులు పాంగి చంద్రు, మండి బాలరాజు, సీసా పంతులు మాట్లాడుతూ.. బుడపనస గ్రామంలో సుమారు 32 కుటుంబాలకు గాను సుమారు160 మంది నివసిస్తున్నామన్నారు. రహదారి సౌకర్యంలేక తీవ్రఅవస్థలు పడుతూ కాలి నడక మీద రాక పోకలు కొనసాగిస్తున్నామన్నారు. అనారోగ్యం పాలైనప్పుడు ఆసుపత్రికి తరలించుటకు డోలిమోతలే దిక్కుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినప్పటికీ రహదరి సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం జన్మన్ గృహ నిర్మాణాలకు సంబంధించి గృహ నిర్మాణ సామగ్రిలు తరలించుటకు రహదారి లేక నానావస్థలు పడుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మండి రణం, మండి సీలి, వంతల రాంబాబు, సీసా లైకోన్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల పరిధిలో 4,5 తేదీలలో "సర్" ప్రత్యేక క్యాంపెయిన్






- ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా పూర్తి చేసి బీఎల్ఓలకుఅందజేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖ తూర్పు, పెన్ పవర్ జూలై 2:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఈ నెల 4, 5 తేదీల్లో జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ప్రజలు పూర్తిగా నింపి, సంతకం చేసి సంబంధిత బీఎల్ఓలకు లేదా సమీప సచివాలయంలో శని, ఆదివారాల్లో తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ కోరారు. ఎన్యుమరేషన్ ఫారం తీసుకున్న ప్రతి ఒక్కరూ దానిని పూర్తి చేసి సమర్పించడం అత్యంత ముఖ్యమని, ఫారం సమర్పించకపోతే ఓటర్ల జాబితాలో పేరు నమోదు ప్రక్రియకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా సర్ కార్యక్రమానికి సంబంధించి లేదా 2002 ఓటర్ల జాబితాలోని వివరాలకు సంబంధించిన సందేహాలు, అభ్యంతరాలు, వివరణలు ఏవైనా ఉంటే సంబంధిత అధికారులు సచివాలయాల్లో అందుబాటులో ఉండి వాటిని నివృత్తి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఓటర్లందరూ ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# 'వీబీజీ--రామ్ జీ' పథకానికి శ్రీకారం

**125 రోజుల ఉపాధి.. రూ.312 రోజువారీ కూలీ: కలెక్టర్ నిషాంతి**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, జీవనోపాధి భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) -- వీబీజీ--రామ్ జీ' పథకాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చింతలవీధిలో గురువారం జిల్లా కలెక్టర్ నిషాంతి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిషాంతి మాట్లాడుతూ, ఇప్పటివరకు అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నూతన మార్పులు చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కుటుంబానికి కల్పించిన 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచడంతో పాటు, రోజువారీ కూలీని రూ.312కు పెంచినట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయానికి ఉపయోగపడే శాశ్వత ఆస్తుల నిర్మాణం, గ్రామీణ రహదారులు, కాలువలు, చెరువుల పునరుద్ధరణ వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత కోసం ఈ-కేవైసీ తప్పనిసరి చేసి, డిజిటల్ పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారానే గుర్తించి అమలు చేస్తామని, అందుకే గ్రామసభల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 125 రోజుల ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు గ్రామాల్లోనే ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం లక్ష్యమన్నారు. గతంలో 100 రోజులపాటు లభించిన ఉపాధిని ఇప్పుడు 125 రోజులకు పెంచడం, రోజువారీ కూలీని రూ.312కు పెంచడం శ్రామికులకు మరింత ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. గ్రామాల్లో నీటి సంరక్షణ, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన పనులకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్ర నాగరాజు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి విద్యాసాగర్‌రావు, పాడేరు తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏపీఎంలు, డీపీఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.8.30 లక్షలతో పంట కాలువ పనులకు శ్రీకారం


- ముల్లుమేట్టలో వీబీజీ--రామ్ జీ పథకం ప్రారంభం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ ముల్లుమేట్ట గ్రామంలో వీబీజీ--రామ్ జీ పథకం కింద పంట కాలువ నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. సుమారు రూ.8.30 లక్షల అంచనా వ్యయంతో 1,000 మీటర్ల పొడవున పంట కాలువ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు లబ్ధిదారులతో పనులను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, పార్టీ నాయకులు గబులంగి గణేష్, బ్రహ్మాజీ పడాల్ హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంట కాలువ నిర్మాణంతో సాగునీటి సౌకర్యం మెరుగుపడి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీలు పాంగి రత్నకుమారి, త్రిమూర్తులు, మెట్ మడపల సుబ్బారావు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి విరిగి ఇంటిపై పడ్డ విద్యుత్ స్తంభం.

- తృటిలో తప్పిన ప్రాణాపాయం.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 2.** మండల పరిధిలోని కొత్తపాలెం పంచాయతీ పినపాడు గ్రామంలో గురువారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఒక విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగి స్థానిక నివాసి వంతల రాందాస్ ఇంటిపై పడింది. ప్రమాద సమయంలో అదృష్టవశాత్తూ విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు, దీంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ కరెంట్ ఉన్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గ్రామంలో దాదాపు 8 విద్యుత్ స్తంభాలు పూర్తిగా బలహీనపడి, విరిగిపోయే స్థితిలో ఉన్నాయని, ప్రమాదకరంగా మారిన ఈ స్తంభాల గురించి గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు ఈ ప్రమాదం జరిగిందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, విరిగిపడిన స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న మిగిలిన 8 స్తంభాలను కూడా వెంటనే మార్చి మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పినపాడు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సొలభం కృష్ణప్రసాద్ సేవలకు ఘన నివాళి..

కుటుంబానికి రూ.82,700 ఆర్థిక సాయం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2:** చింతపల్లి మండలంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడు కీర్తిశేషులు సొలభం కృష్ణప్రసాద్ పెద్దకర్మ సందర్భంగా జీకేవీధి మండల ఉపాధ్యాయ బృందం హాజరై ఘనంగా నివాళు లర్పించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందిన తమ సహోద్యోగి అకాల మరణం విద్యాశాఖకు, ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కృష్ణప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉపాధ్యాయులు, జీకేవీధి మండలంలోని ఉపాధ్యాయులందరూ కలిసి సేకరించిన రూ.82,700 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుంచి రావలసిన ఉద్యోగ సంబంధిత బకాయిలు, ఇతర ప్రయోజనాలు త్వరితగతిన అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ం

## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అండ**

**జి.మాడుగుల.పెన్ పవర్.జూలై(2)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడు సొలభం కృష్ణ ప్రసాద్ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం తరపున బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కిట్లంగి ప్రసాద్, మాసాడ రాంబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడం సంఘం బాధ్యత అని తెలిపారు. కృష్ణ ప్రసాద్ కుటుంబానికి సంఘం సభ్యుల సహకారంతో సేకరించిన ఆర్థిక సాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ సభ నిర్వహించిన స్పెషలాఫీసర్.




**హుకుంపేట పెన్ పవర్ జూన్ 2 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం. రాఫా పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవిక మిషన్ గ్రామీణ పథకం పై జరిగిన గ్రామ సభ లో పాల్గొన్న అరకు ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ మరియు పెసా మండల అధ్యక్షులు శంకర్ రావు, పంచాయితీ మాజీ వైస్ సర్పంచ్ మోహన్ రావు అల్లూరి జిల్లా హుకుంపేట మండలం రాప పంచాయితీ లో పంచాయితీ సెక్రెటరీ, స్పెషల్ ఆఫీసర్ ఏ ఓ ఆధ్వర్యంలో వి బి -జి రామ్ జి పథకం పై గ్రామసభ జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హుకుంపేట మండలం పెసా కమిటీ అధ్యక్షులు చప్పలి శంకర్ రావు , రాప పంచాయితీ మాజీ వైస్ సర్పంచ్ గంజాయి మోహన్ రావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి సంబందించి వైస్ సర్పంచ్ మోహన్ పెసా అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ ఎం జి ఎన్ఆర్ఈజీఎస్. 2005 సంవత్సరంలో ప్రారంభించి నేటికీ 21 ఏళ్లు పూర్తయింది ఈరోజు నుంచి ఈ పథకం పేరును వి బి జి రామ్ జి పేరు గా మార్పు చేశారు, ఈ పథకం ఈరోజు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి జిల్లా ముక్కావారిపల్లెలో ప్రారంభించారు, ఈ పథకంలో ఒక కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ 312 రూపాయలు ప్రకటన చేసారని ఈ సందర్భంగా గా అన్నారు మరియు పంచాయితీ లోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలు, మంచినీటి కోసం రిపేర్ వర్క్ చేయించాలని స్పెషల్ ఆఫీసర్ ఏ ఓ ఈ సమస్యలు వెంటనే పరిష్కారం చెయ్యాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ మండల ఏ ఓ సన్యాసినాయుడు పంచాయితీ సెక్రెటరీ సత్యనారాయణ, మాజీ సూపర్ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ ధర్మయ్య దొర, రాప గ్రామ పెసా ఉపాధ్యక్షులు రాంబాబు, కళ్యాణ్, దేముడు, వార్డ్ మెంబర్లు, పెసా సభ్యులు, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మెడికల్ సిబ్బంది, పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు

## గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన







- ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పోస్టర్ల ఏర్పాటు
- సీపీ ఆదేశాలతో సీఐ సన్యాసినాయుడు ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూలై 2 :** నగరంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, ముఖ్యంగా యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాలల్లో డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే తీవ్ర అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలు కేవలం ఆరోగ్యాన్నే కాదు, చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని స్పష్టం చేశారు. కొద్దిసేపటి ఆనందం కోసం తీసుకునే డ్రగ్స్ జీవితాంతం బాధలకు కారణమవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మంచి స్నేహితులను ఎంచుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు. మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు కూడా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తూ పోస్టర్ల ద్వారా సందేశాలను విస్తృతంగా ప్రచారం చేసి, ప్రతిజ్ఞ చేయించాలని కోరారు. యువతలో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని గోపాలపట్నం పోలీసులు వెల్లడించారు.

## నేడు చింతపల్లిలో అఖిలపక్ష సమావేశం.





**చింతపల్లి పెన్ పవర్ జూలై 2.**

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం (జూలై 3న) మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిట్లంగి ప్రసాద్, మధుబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంత సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు, మేధావులు, నిరుద్యోగ యువత, గిరిజన సమాజానికి చెందిన ప్రతి ఒక్కరూ విధిగా హాజరుకావాలని వారు కోరారు. అందరూ బాధ్యతగా ఈ అఖిలపక్ష భేటీలో భాగస్వాములై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ సీతరామాలయం శంకుస్థాపన

శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 20 లక్షల రామాలయానికి రూపాయలు మంజూరు



**జి.మాడుగుల.పెన్ పవర్.జూలై (2)** మండలం లువ్వా సింగి పంచాయతీ రాసకొండ గ్రామంలో శ్రీ సీతారామాలయం శంకుస్థాపన విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగింది ఈ యొక్క దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు నిదుల ద్వారా 20 లక్షలతో మంజురైన దేవాలయం దేవదాయ ధర్మాదాయశాఖ ఆర్దిక సాయంతో శంకుస్థాపన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు జిల్లా కోఆర్డినేటర్ రీమలిఅప్పలరాజు మండల గౌరవ అధ్యక్షులు జర్ర గంగాధర్ రావు పాల్గొన్నారు రాచకొండ గ్రామస్తులు ఆలయ కమిటీ అధ్యక్షులు జర్త కోటేశ్వరరావు ఎ చిన్నబ్బాయి శెట్టి చిరంజీవి లక్ష్మయ్య మరియు గ్రామస్తులు సహకారంతో శంకుస్థాపన నిర్వహించడం జరిగింది ఇట్లు వి.హెచ్.పి జిల్లా కోఆర్డినేటర్ రీమలి అప్పలరాజు

# గిరిప్రదక్షిణ నాటికి రోడ్డు పనులు పూర్తి చేయాలి

- ఇందిరానగర్, ఎన్ఎస్టిఎల్ రోడ్ విస్తరణ పనుల పరిశీలన
- కాంట్రాక్టర్‌కు ఆరు రోజుల గడువువిచ్చిన ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూలై 2 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని ఇందిరానగర్ నుంచి ఎన్ఎస్టిఎల్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్న ఆయన, ఈ నెల 28న జరిగే ప్రతిష్టాత్మక సింహాచలం గిరిప్రదక్షిణ నాటికి రహదారి పనులు పూర్తిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల నాణ్యతతో పాటు వేగంపైనా ప్రత్యేక దృష్టి సారించిన గణబాబు, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైతే రాత్రింబవళ్లు పనిచేసి గిరిప్రదక్షిణకు ముందు రహదారిని పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**రిటైనింగ్ వాల్ పనులపై అసంతృప్తి..**

పనులు ఆలస్యమైతే భక్తులు ఇబ్బందులు పడతారని హెచ్చరిక చేశారు. పరిశీలన సందర్భంగా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఆశించిన వేగంతో సాగకపోవడంపై ప్రభుత్వ విప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, మరో ఆరు రోజుల్లోగా అన్ని పనులు పూర్తి చేయాలని కఠినమైన గడువు విధించారు. గిరిప్రదక్షిణ సమయంలో లక్షలాది మంది భక్తులు ఈ మార్గంలో ప్రయాణించే అవకాశం ఉన్నందున, పనులు పూర్తికాకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. భక్తుల సౌకర్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న గణబాబు, ఈ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కాకానినగర్ అండర్‌పాస్ బాధితులకు నష్టపరిహార చెక్కుల పంపిణీ

- ప్రభుత్వం బాధితులకు అండగా నిలిచింది ఎమ్మెల్యే, విప్ గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూలై 2 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని కాకానినగర్ వద్ద వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అండర్‌పాస్ పనుల కారణంగా ఇళ్లు, నిర్మాణాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ (నిర్మాణ నష్టపరిహారం) చెక్కులను పంపిణీ చేసింది. ఎన్ఏడీ విజన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్, చీఫ్ ఇంజనీర్ కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ఎన్ఏడీ ఫ్లైఓవర్ దాటిన తర్వాత కాకాని నగర్ జంక్షన్ వద్ద రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అండర్‌పాస్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. నగర ప్రజల రాకపోకలు సులభతరం కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని తెలిపారు. అభివృద్ధి పనుల వల్ల ఇళ్లు కోల్పోయిన వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం వేగంగా నష్టపరిహారం మంజూరు చేసిందని, ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం

వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ, అండర్‌పాస్ పనులను వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. నిర్మాణ పనుల సమయంలో స్థానికులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నష్టపరిహార పంపిణీలో పూర్తి పారదర్శకత పాటించి అర్హులందరికీ సకాలంలో చెక్కులు అందజేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమవతి, వీఎంఆర్‌డీఏ ఉన్నతాధికారులు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్ బాబు, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. సకాలంలో నష్టపరిహారం అందించినందుకు బాధితులు ప్రభుత్వం, గణబాబు, వీఎంఆర్‌డీఏ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూజారిపాకల్లో విబీజీ రామ్ జీ పథకం పనులకు శ్రీకారం



**గూడెం కొత్తవీధి, జూలై 2:** జీకే వీధి గ్రామపంచాయతీ పరిధిలోని పూజారిపాకలు గ్రామంలో వీబీజీరామ్ పథకం కింద రూ.7 లక్షల వ్యయంతో చేపట్టనున్న పంటకాలువ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ పనుల ద్వారా సుమారు 2,000 పనిదినాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొర్ర బలరాం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వీబీజీరామ్‌గా పేరు మారిన నేపథ్యంలో విడుదలైన నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. పంటకాలువ నిర్మాణాన్ని నాణ్యతతో పూర్తి చేసుకొని సాగునీటి సౌకర్యాన్ని మెరుగుపర్చుకోవాలని, దీనివల్ల వరితో పాటు ఇతర పంటల సాగుకు కూడా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా లభించే ఆదాయాన్ని కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాకూరి వెంకటరమణ, జనసేన పంచాయతీ అధ్యక్షుడు గడుతూరి పరమేశ్వరరావు, వీబీజీరామ్ సిబ్బంది, వీఆర్‌పీలు లక్ష్మణ్, సాయిపవన్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణకు ట్రాఫిక్ ప్రత్యేక ప్రణాళిక

**సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టిన అధికారులు**

**ప్రత్యామ్నాయ మార్గాల ఖరారు**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు**



**సింహాచలం, పెన్ పవర్, జూలై 2 :** ఈ నెల 28న జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన సమన్వయ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసు, ట్రాఫిక్, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగాల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా అడవివరం ప్రధాన రహదారి, అక్కడ ఏర్పడే ట్రాఫిక్ సమస్యలు, వాహనాల రాకపోకలపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు అడవివరం నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను అవసరమైన సమయంలో తొలిపావంచ మీదుగా గాంధీనగర్, చెరువు వైపు మళ్లించే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి వాటిని అమలు చేసే దిశగా చర్యలు చేపట్టారు. అవసరమైన చోట్ల రోడ్ల విస్తరణ, బస్సుల రాకపోకలకు అనువైన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. త్వరలోనే ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. డీసీపీ మేరీ ప్రశాంతి, ఏసీపీ పేడాడ ప్రదీప్తి, ట్రాఫిక్ ఏసీపీ, గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు, ఎస్సై మారయ్య, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ రోజున భక్తులు పోలీసు, ట్రాఫిక్ శాఖ సూచనలను పాటించి సహకరించాలని ఈవో జల్లేపల్లి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

## నాతవరం పంచాయతీలో వీబీజీఆర్జీ పథకం ప్రారంభం....



- గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపరచడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం....
- వీఆర్పీలు నాగ సత్యనారాయణ, రాఘవ.....

**నాతవరం,పెన్ పవర్ (జూలై 02):** మండల కేంద్రమైన నాతవరంలో వీబీజీఆర్జీ (ఎఆఎంత్ దీష్టుతీష్ +ఋతీఋత్వవ =శీఓస్త్రుతీ ఖఅఎ ాఋయవవజఅఋ వీఅంంఅశీఅ) పథకాన్ని వీఆర్‌పీలు నాగ సత్యనారాయణ,రాఘవ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఆర్‌పీలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గతంలో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకానికి బదులుగా జూలై 1వ తేదీ నుంచి వీబీజీఆర్జీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ శ్రామిక కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల ఉపాధి కల్పించడంతో పాటు, పనులు పూర్తి చేసిన 15 రోజుల లోపే వేతనాలను వారి ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపడేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం పిఎస్ఈఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం,మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, ఇటంశెట్టి సీతారాం, బంగారు సూరిబాబు, శెట్టి సత్యనారాయణ, పారుపల్లి దాసు, గ్రామ టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ,పినిరెడ్డి పండు,అంకం రెడ్డి శివ, చింతకాయల శ్రీనివాసరావు,సామర్ల రామారావు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సేవలు అందించేందుకు గిరిజన బిడ్డ సిద్ధం.

**ఆర్మీ 'అగ్నివీర్'గా కృష్ణవంశీ ఎంపిక.**

**ఎలాంటి శిక్షణ లేకుండానే సత్తా చాటిన గిరిజన యువకుడు.**

**ఘనంగా సన్మానించిన చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా.**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 2.** పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని అల్లూరి జిల్లాకు చెందిన ఓ గిరిజన యువకుడు నిరూపించాడు. ఎలాంటి ముందస్తు శిక్షణ (కోచింగ్) లేకుండానే ఇండియన్ ఆర్మీకి ఎంపికై సత్తా చాటాడు. కొయ్యూరు మండలం బంగారంపేట గ్రామానికి చెందిన పాంగి కృష్ణవంశీ 'అగ్నివీర్'గా ఎంపికైన సందర్భంగా.. చింతపల్లి అదనపు ఎస్పీ (ఏఎస్పీ) నవజ్యోతి మిశ్రా అతడిని కార్యాలయానికి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. కృష్ణవంశీ తల్లిదండ్రులు పాంగి రాజబాబు, ఉమామహేశ్వరి వ్యవసాయ కూలీలు. వీరికి ఇద్దరు కుమారులు కాగా.. రెండో కుమారుడైన కృష్ణవంశీని పోలీస్ లేదా ఆర్మీలో చూడాలని తండ్రి కలలు కన్నారు. పేదరికంలోనూ కష్టపడి కుమారుడిని చదివించారు. 1 నుంచి 5వ తరగతి వరకు సొంత గ్రామంలో, 6 నుంచి 10వ తరగతి వరకు మారికవలసలో, ఇంటర్మీడియట్ కాకరపాడు రెసిడెన్షియల్ కళాశాలలో పూర్తి చేసిన కృష్ణవంశీ.. చింతపల్లిలో ఐటీఐ చదివాడు. తండ్రి ఆశయానికి తోడు, స్థానిక పోలీసుల ప్రోత్సాహంతో ఇటీవల 2025 మార్చిలో వెలువడిన ఆర్మీ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేశాడు. తన సొంత కృషితో శ్రమించి ఆర్మీకి ఎంపికై తల్లిదండ్రుల కలను సాకారం చేశాడు. ఈ సందర్భంగా ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రాంతం నుంచి ఎలాంటి శిక్షణ లేకుండానే ఆర్మీలో ఉద్యోగం సాధించడం ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందన్నారు. కృష్ణవంశీని ఆదర్శంగా తీసుకుని నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మంచి ఉద్యోగాలు సాధించి, సమాజ సేవకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో కృష్ణవంశీ తల్లిదండ్రులు, బంధువులు, తోటి యువకులు పాల్గొన్నారు.




## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముంచంగిపుట్టు మండల వైసిపి అధ్యక్షుడు పాంగి పద్మారావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 02.** మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైసిపి అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు వెళ్ళాలని అన్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, మరో రెండు రోజులు వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపారన్నారు. వర్షాల వలన తడిచిన కరెంటు స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలును ముట్టకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. చిన్న పిల్లలు, వృద్దులు బయటకు రాకుండా చూసుకోవాలని, రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని, ఉదృతంగా ప్రవహిస్తున్న గెడ్డల వైపు వెళ్లకూడదన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జీకే వీధి మండల నూతన వ్యవసాయ అధికారిగా సురేష్ బాధ్యతల స్వీకరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 2:** మండలం నూతన వ్యవసాయ అధికారిగా (ఏఓ) నల్లమిల్లి సురేష్ గురువారం మండల కేంద్రంలో ప్రస్తుత వ్యవసాయ అధికారి డి గిరిబాబు నుండి అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్సి) నిర్వహించిన వ్యవసాయ అధికారుల ఉద్యోగ నియామకాల్లో భాగంగా ఆయన ఈ మండలానికి ఎంపికయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గిరిజన రైతాంగానికి ప్రభుత్వం అందించే సబ్సిడీలు,సంక్షేమ పథకాలను సకాలంలో చేరవేసేందుకు కట్టుబడి ఉంటానని చెప్పారు. ఏజెన్సీ ప్రాంత వాతావరణానికి అనువైన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తూ,పంట దిగుబడులు పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారి దాసరి గిరిబాబు తన ఉద్యోగ బాధ్యతలను నూతన వ్యవసాయ అధికారి నల్లి సురేష్ కు అప్పగించారు.

# అటవీ సిబ్బందికి ఆరోగ్యపాఠాలు.

- ఒత్తిడిని జయించి, విధుల్లో రాణించాలి.
- అవగాహన సదస్సులో డీఎఫ్‌వో వై.వి.నరసింహారావు.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 2.** విధి నిర్వహణలో నిరంతరం అడవుల్లో తిరుగుతూ శ్రమించే అటవీశాఖ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చింతపల్లి డివిజనల్ అటవీ అధికారి (డీఎఫ్‌వో) వై.వి.నరసింహారావు సూచించారు. ఉద్యోగులు ఒత్తిడికి గురికాకుండా ఉండాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. చింతపల్లి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అటవీశాఖ సిబ్బందికి గురువారం 'ఫిజియోథెరపీ – ఆరోగ్య పరిరక్షణ' అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిజాం ఫిజియోథెరపిస్టులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ రమేష్ హాజరై సిబ్బందికి ఆరోగ్య పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. నిరంతర ప్రయాణాలు, అటవీ ప్రాంతాల్లో విధుల వల్ల ఉద్యోగులు ఎదుర్కొనే శారీరక నొప్పులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను, దైనందిన జీవితంలో పాటించాల్సిన చిన్నపాటి వ్యాయామాలను సిబ్బందికి చేసి చూపించారు. అనంతరం డీఎఫ్‌వో నరసింహారావు మాట్లాడుతూ.. శారీరక, మానసిక ఆరోగ్యం బాగున్నప్పుడే విధులు సమర్థవంతంగా నిర్వర్తించగలమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారులు ఎస్.వెంకట్రావు, జె.ప్రశాంతి కుమారి, శిక్షణ (ట్రైనింగ్) రేంజ్ అధికారి కె.మణికృష్ణ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి జయంతికి 'చేయూత వారియర్స్ బృహత్తర కార్యక్రమం.

ఈ నెల 4న చింతపల్లిలో మహా రక్తదాన శిబిరం.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 2.** మన్యం వీరుడు, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు 129వ జయంతిని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే 'చేయూత వారియర్స్' బృందం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అల్లూరి జయంతి వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసేలా అల్లూరి అభిమానులతో కలిసి ఈ నెల 4వ తేదీన (శనివారం) చింతపల్లిలో మెగా రక్తదాన శిబిరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. స్థానిక మెయిన్ రోడ్డులోని మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఉదయం 8 గంటల నుంచి ఈ శిబిరం ప్రారంభం కానుంది. నర్సీపట్నం ప్రభుత్వ బ్లడ్ సెంటర్, చింతపల్లి ప్రభుత్వ బ్లడ్ సెంటర్లతో పాటు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థల సౌజన్యం, వైద్య సహకారంతో చేయూత వారియర్స్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమాజ సేవ పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ చేయూత వారియర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేశారు. "రక్తదానం చేయండి – ప్రాణదాతలు కండి" అనే నినాదంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో యువత, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఒక్కరు చేసే రక్తదానం ఆపదలో ఉన్న ఎందరో ప్రాణాలను కాపాడుతుందని, కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు దూనబోయిన రమణ, ఇమ్మంది గిరి, దూనబోయిన నాగు, సేశెట్టి గోవింద్, ఇందుగ శేఖర్, బ్లడ్ సెంటర్ నిర్వాహకుడు అనిల్ అలాగే అల్లూరి అభిమానులు సంయుక్తంగా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ద

# ఓటరు జాబితా నవీకరణ వేగవంతం.. నాలుగు గ్రామాల్లో ప్రత్యేక ఈఎఫ్ నమోదు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 2**: జీకే వీధి మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్లు నం. 21, 23 పరిధిలోని గ్రామాల్లో ఆవాసాల వారీగా ఎన్యుమరేషన్ ఫారమ్ (ఈఎఫ్) నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు పర్యవేక్షణలో నిర్వహించారు.పోలింగ్ స్టేషన్ నం. 21 పరిధిలోని పాములరాయి, తంగులగొంది గ్రామాల్లో సుమారు 40 ఎన్యుమరేషన్ ఫారమ్‌లు నమోదు చేశారు. అలాగే పోలింగ్ స్టేషన్ నం. 23 పరిధిలోని నీలవరం, కొత్తగూడెం గ్రామాల్లో మరో 70 ఫారమ్‌లు నింపారు.నమోదైన ఫారమ్‌ల వివరాలను సంబంధిత బీఎల్‌వోలు ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను ప్రారంభించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్ నం. 23 పరిధిలో మరణించిన 22 మంది ఓటర్లకు సంబంధించిన పంచనామాలు సేకరించి, నిబంధనల ప్రకారం ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు సూచించారు.

# అన్నవరం దేవస్థానం విద్యాసంస్థల్లో ఉచిత మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం





**అన్నవరం, పెన్ పవర్ జూలై 2:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నడుపబడుతున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఉచిత మధ్యాహ్న భోజన పథకం" గురువారం అత్యంత ఘనంగా ప్రారంభించబడింది.

కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్ల సూర్య చక్రధర్రావు (ఈవో) ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారితో పాటు దేవస్థానం పాలకవర్గ సభ్యులు సురేష్ , చిరంజీవి , కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థుల ఇబ్బందులను దూరం చేయడమే లక్ష్యం: ఈవో

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఈవో నల్ల సూర్య చక్రధర్ రావు మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుండి, గ్రామీణ నేపథ్యాల నుండి వచ్చే విద్యార్థులు ఉదయాన్నే ఇళ్లనుంచి బయలుదేరడం వల్ల సరిగ్గా భోజనం చేయలేక ఇబ్బంది పడుతున్నారని, వారి ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే స్వామివారి కృపతో ఈ పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. భక్తులకు అందించే పవిత్రమైన సత్యదేవుని అన్నప్రసాదాన్ని (రైస్, పప్పు, కూర, చట్నీ, సాంబారు, మజ్జిగతో పాటు స్వామివారి గోధుమనూక ప్రసాదం) ఇకపై ప్రతిరోజూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంగా వడ్డించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి సంకోచం లేకుండా ఈ సదుపాయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

"కళాశాల దశ అనేది జీవితాన్ని నిర్దేశించే అత్యంత కీలకమైన సమయం. దేవస్థానం కల్పిస్తున్న ఈ వసతులను ఆసరాగా చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి విద్యాసంస్థలకు, అన్నవరం దేవస్థానానికి మంచి పేరు తీసుకురావాలి. చదువుతో పాటు సమాజంలో క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవంతో కూడిన నడవడికను అలవర్చుకోవడం అంతే ముఖ్యం."

--- నల్ల సూర్య చక్రధర్ రావు, దేవస్థానం ఈవో

హర్షం వ్యక్తం చేసిన అధ్యాపకులు, విద్యార్థులు

గతంలో హైస్కూల్ విద్యార్థులకే పరిమితమైన ఈ అన్నప్రసాద వితరణను.. ఇప్పుడు కూటమి ప్రభుత్వ విద్యాభివృద్ధి చర్యల్లో భాగంగా జూనియర్, డిగ్రీ కళాశాలల్లోని సుమారు 500 మందికి పైగా విద్యార్థులకు విస్తరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తమపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ అద్భుతమైన వసతిని కల్పించిన దేవస్థానం యాజమాన్యానికి, పాలకమండలికి కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు అధికారికంగా భోజన వితరణ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.







# 125 రోజుల వేతన ఉపాధి కల్పించడమే వీబీ-జీరామ్ జీ పథకం లక్ష్యం



జేసి అపూర్వ భరత్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్" (విబి జీ రామ్ జీ) పథకం జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం జగ్గంపేట మండలం రాజపుడి గ్రామంలో ఘనంగా జరిగింది. డ్వామా పీడీ ఎస్.మధుసుధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై, గ్రామంలోని నరసన్న చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విబి జీ- రామ్ జీ నూతన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని శ్రామికుల సంక్షేమం కోసం గతంలో ఉన్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం స్థానంలో కేంద్రం ప్రభుత్వం 'వికసిత్ భారత్–జీ రామ్ జీ' (విబి జీ రామ్ జీ) పేరుతో కొత్త పథకాన్ని నేటితో శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రధాన ఉద్దేశ్యం, ఉపాధి శ్రామికులకు ఏడాదిలో 125 రోజుల పాటు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద వ్యవసాయ పనులు తక్కువగా ఉన్న సమయంలో కార్మికులకు ఉపాధి హామీ కల్పించడం, గ్రామీణ మౌలిక సదుపాయాలైన గ్రావెల్ రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం వంటి పనులను ప్రోత్సహించడం వంటి పనులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఉపాధిని కల్పించి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడమే ఈ విబీ జీ రామ్ జీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాజపూడిలోని నరసన్న చెరువు వంటి జలవనరుల అభివృద్ధి, ఈ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని, అర్హులైన వారందరికీ పథకం ఫలాలు పారదర్శకంగా అందేలా అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయ చేసుకుంటూ పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గౌరీ శంకర్ కళ్యాణ మండపంలో తిరుపతిలో జరుగుతున్న విబి జీ- రామ్ జీ జాతీయ స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని జేసీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధి శ్రామికులు వీక్షించారు. కార్యక్రమంలో జగ్గంపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), ఎస్వీఎస్ అప్పలరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, బిజెపి నాయకులు కందుల అచ్యుతరామయ్య, పెద్దాపురం డివిజన్ ఏపీడి ఎం.భాను ప్రకాష్, తహశీల్దార్ ఆర్.రమేష్, ఎంపీడీవో ఎవీఎస్ చంద్రశేఖర్, ఏపీవో ఆర్.గంగాభవాని, విబి జీ రామ్ జీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఆసుపత్రిలో సిటీ స్కాన్ పెట్టాలి.

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



**అరకులోయ పెన్ పవర్ జూన్ 2:** ఆదివాసీ ప్రాంతం ఏజెన్సీ ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు..పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అరకువేలి వంద పడకల ఏరియా ఆసుపత్రిలో అనంతగిరి ,అరకువేలి,డుంబ్రిగూడ మండలాలతో పాటు ఒడిస్సా ప్రాంతం నుంచి వైద్యం కోసం అరకు ఏరియా ఆసుపత్రికి రోగులు వస్తున్నారని ప్రతిరోజు ఓపి సుమారు 400 ఉంటుందని శుక్రవారం, సోమవారం ఓపి 600 పైగానే ఉంటుందని అరకు ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అవసరమైన సర్జరీలు సమర్థవంతంగా నిర్వహించి చికిత్స అందిస్తున్నాప్పటికీ సిటీ స్కాన్ మిషన్ లేకపోవడం వలన పాడేరు జిల్లా ఆసుపత్రి, విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో పంపిస్తున్నారని అనంతగిరి,అరకువేలి, డుంబ్రిగుడ మండలాలతో పాటు సమీపంలో ఉన్న ఒడిశా రాష్ట్రం ప్రజలు వేలాది మంది ప్రజలకు అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సిటీ స్కాన్ లేకపోవడం వల్ల బ్రెయిన్,గుండె,ఊపిరితిత్తుల సమస్యలతో పాటు ఇతర రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆదివాసీ ప్రాంతానికి తలమానికంగా ఉన్నా అరకు ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ మిషన్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**అరకులోయ పెన్ పవర్ జూన్ 2:** అరకులోయ మండలం లోతేరు పంచాయతీకి చెందిన అంటిపర్తి, ముసిరిగూడ, దుద్దుకోండి, గ్రామస్తులకు లోతేరు సచివాలయంలో డిప్యూటీ తాసిల్దార్ చేతుల మీదుగా భూపట్ట పుస్తకాలు పట్టేదారులకు పంపిణీ చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం ముద్రించిన భూ పట్టా పాస్ పుస్తకాలు రద్దు చేసి కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో కూడిన భూ పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోతేరు సూపర్ సర్పంచ్ గుబాయి.శ్రీరామ్, వార్డ్ మెంబర్లు కొర్ర .సుబ్బారావు, వెంకట్రావు, స్వామి, సచివాలయ సిబ్బంది వీఆర్వో, సచివాలయ సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఏపీ ఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ చేతుల మీదుగా వీ బీ జీ రామ్ జీ పనులకు శ్రీకారం....

* కత్తిపూడిలో ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో పనులను ప్రారంభించిన వెన్నా శివ
* ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధే లక్ష్యమన్న అధికారులు

**శంఖవరం పెన్ పవర్ జులై 02:-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్-గ్రామీణ్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (వీబీ జీ రామ్ జీ) కార్యక్రమాన్ని గురువారం శంఖవరం మండలంలోని కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో మండల అభివృద్ధి అధికారి యు నాగేంద్ర,ఏపివో శ్రీనివాసరావుతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ వీబీ జీరామ్ జీ కార్యక్రమం గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి వేగవంతమవుతుందని, గ్రామాలే అభివృద్ధి కేంద్రాలుగా మారాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనుల ప్రణాళిక రూపొందించడం ఈ పథకం ప్రత్యేకత అని వివరించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి

యు.నాగేంద్ర మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు,అమలు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా గుర్తించిన అభివృద్ధి పనుల వివరాలను వివరించారు. జూన్ 30తో ప్రస్తుత ఉపాధి హామీ పథకం ఆన్‌లైన్ విధానం ముగియగా,జూలై 1 నుంచి వీబీ జీ రామ్ జీ మార్గదర్శకాల ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి 125 రోజుల ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపాధి పనుల ప్రాధాన్యతను నిర్ణయించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే నీటి సంరక్షణ,ప్రకృతి వనరుల అభివృద్ధి, గ్రామ మౌలిక సదుపాయాల కల్పన,జీవనోపాధి అభివృద్ధి, విపత్తు నివారణ వంటి 318 రకాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కల్పించబడిందని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి, నీటి సంఘం అధ్యక్షుడు దేశిలింక వెంకటరమణ,టీడీపీ టౌన్ అధ్యక్షుడు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు




సాదనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను,నాయకులు కొయ్యా రమణతో పాటు అమజాల రామకృష్ణ, చోడపునీడి బాబ్జి,కోటిపల్లి కాశీ,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆక్రమణ కాదు...అంతా సక్రమే

**వ్యక్తిగత కారణాల వల్ల నాపై ఆరోపణలు గెడ్డం బుల్లమ్మ**



**శంఖవరం పెన్ పవర్ జులై 02:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలం శంఖవరం గ్రామం లో మా పెదనాన్న గెడ్డం సత్యం కు 1974 లో డి పట్టా భూమిని, 2021 సంవత్సరంలో అతని దగ్గర 4 సెంటు భూమి ని కోనుగోలు చేశానని గెడ్డం బుల్లమ్మ పేర్కొన్నారు. శంఖవరం గ్రామంలో బుల్లమ్మ స్వ గృహం వద్ద గురువారం సాయంత్రం 5 గంటలు కు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను ఎటువంటి ప్రభుత్వ భూమి ఆక్రమణ చేయలేదని , అంతా సక్రమంగా సంపాదించుకున్నాని ఆమె తెలిపారు. సాయి బాబా గుడి ప్రక్కన దళిత మహిళా ఉండకూడదని మరో సామాజిక వర్గానికి చెందిన మేకల కృష్ణ నాపే లేని పోని ఆరోపణ చేస్తున్నారని, కులం పేరుతో దూషిస్తూ, అవమానం గురి చేసాడని బుల్లమ్మ ఆరోపించింది. గ్రామంలోని చాలా చోట్ల ప్రభుత్వ భూమి ఆక్రమ జరుగుతుందని అదేమీ పట్టించుకోకుండా నేను కొనుగోలు చేసిన భూమికి ఫోటోలు తీస్తున్న సమయంలో ఎందుకు ఫోటోలు తీస్తున్నారని నిలదీయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సమయంలో వ్యక్తిగతంగా అవమానించి పోలం పేరుతో దూషించారని బుల్లెమ్మ ఆరోపించింది. మేకల కృష్ణ, పర్వత రామకృష్ణ లపై అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బుల్లెమ్మ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపింది. వారిద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దయచేయలని ఆమె కోరింది.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చినబాబు మాదిగ, కాకినాడ జిల్లా అధ్యక్షులు అనంతారవు రాజు మాట్లాడుతూ దళిత మహిళపై వేధింపులు చేయడం సక్రమం కాదని, బుల్లెమ్మకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, అవసరం అయితే రాష్ట్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కృష్ణ మాదిక్కు దృష్టికి తీసుకువెళ్లే, న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ప్రభావితం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేసామని తెలిపారు. 2015 నుంచి బుల్లెమ్మను వ్యక్తిగతంగా వేధిస్తున్నారని చినబాబు తెలిపారు.

ఇదంతా వ్యక్తిగత కక్షలో కారణమని, మేకల కృష్ణ మానసికంగా వేధిస్తున్నాడని చినబాబు ఆరోపించారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

# శంఖవరం ప్రజలు సహకరించండి ..



**టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్...**

**నిద్రలేచిన ఆర్ అండ్ బి అధికారులు**

**శంఖవరం పెన్ పవర్ జులై 02:-** ఈ రోడ్డుపై ప్రయాణం నరకయాతన అనే విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటివరకు కుంభకర్ణుడి నిద్రలో ఉన్న ఆర్ అండ్ బి శాఖ ఒక్కసారిగా నిద్రలేచి గురువారం మధ్యాహ్నం శంఖవరం గ్రామంలో రోడ్డును పరిశీలించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పర్వత సురేష్ గృహ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అన్నవరం ఎస్సై హరిబాబు, తుని ఆర్ అండ్ బి ఏ ఈ రజిని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఉన్నారు.

సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శంఖవరం కత్తిపూడి రహదారిలో రోడ్డు మరమ్మతుల కోసం భారీ వాహనాలను 36 గంటలుగా ఆపాం. సాధారణ మరమ్మతులకు బదులుగా కాంక్రీటు సిమెంట్ రోడ్డును నిర్మించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని, పత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ సహకారంతో సుమారు నాలుగు కిలోమీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి సుమారు 4 కోట్ల 50 లక్షలు తో ప్రతిపాదన పంపించడం జరిగిందని తెలిపారు. శంఖవరం జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర నుంచి ఊరు చివర ఇండియన్ గ్యాస్ గోడౌన్ వరకు సుమారు 8 నుంచి 10

# వీజీబీ--రామ్‌జీ పథకం కూలీలకు వరం





* గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట
* ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**పెన్ పవర్ రావులపాలెం, జూలై 2:** గ్రామీణ పేదలకు ఏడాదికి 125 రోజుల ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టికి దోహదపడే వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (వీజీబీ--రామ్‌జీ) పథకం గ్రామీణాభివృద్ధికి కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం కేతరాజుపల్లిలో గురువారం ఉపాధి కూలీలతో కలిసి పథకాన్ని ప్రారంభించిన ఆయన, కొబ్బరి మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గతంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృత లక్ష్యాలతో వీజీబీ--రామ్‌జీగా రూపుదిద్దారని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు ఎక్కువ పనిదినాలు, మెరుగైన వేతనాలు, గ్రామాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన ఒకేసారి సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

కూలీలకు కనీస వేతనం రూ.300కు పైగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, రాష్ట్రంలో రోజువారీ వేతనం రూ.307 నుంచి రూ.312కు పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పనుల సమయంలో కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని చెప్పారు. ఈ పథకం కింద గ్రామీణ రహదారులు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం, కాలువల పునరుద్ధరణ, జల సంరక్షణ పనులు, వ్యవసాయ అనుబంధ మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలోనూ గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేలా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు.

ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు సమకూర్చనున్నట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, కొత్తపేట నియోజకవర్గంలో జల సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామీణ ఉపాధి విస్తరణకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ ప్రారంభం




**గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ముందడుగు**

**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 2:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపు, జీవనోపాధి మెరుగుదల, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అజీవిక మిషన్ కార్యక్రమాన్ని తిరుపతి లో డిప్యూటీ సిఎమ్ పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రైతు సేవా కేంద్రాలలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఉపాధి కల్పించడం, జీవనోపాధి అవకాశాలను విస్తరించడం, గ్రామీణ మౌలిక వసతులను బలోపేతం చేయడం, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్రాభివృద్ధిని సాధించడమే ఈ మిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యక్ష ప్రసారాన్ని సిబ్బంది వీక్షించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఉపాధి శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు ల్యాప్టాప్ వితరణ



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 02;** మండలంలోని చింతలూరు గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు దాసరి రామారావు, నాగవేణి దంపతులు సుమారు 92 వేల రూపాయిల ఆర్థిక సౌజన్యంతో ప్రముఖ డెల్ కంపెనీ ల్యాప్టాప్ ను గురువారం బహుకరించారు. వారి కుటుంబ సభ్యులు గన్ని వెంకట్రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో ఎ. రాజు, చింతలూరు ప్రత్యేక అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారి-1 బి.అప్పాజీ,మండల విద్యాశాఖ అధికారి-2 రాజు ఆవిష్కరించి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత తరంలో సాంకేతిక విద్యను ప్రాథమిక స్థాయి నుంచే బోధించాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకు ఈ ల్యాప్టాప్ ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసి డిజిటల్ విధానంలో బోధన ద్వారా విద్యార్థులు మరింత స్పష్టంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని, అలాగే పాఠశాల సాంకేతిక అవసరాలకు ల్యాప్టాప్ ఉపయోగకరం ఉంటుందని తెలియజేసి దాతలను అభినందించారు. గ్రామస్తులు, దాతల ప్రోత్సాహంతో పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, సహోపాధ్యాయులు వాసా దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్ జూలై 02;** ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామంలో చింతలూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న ఆధ్వర్యంలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంధిపూడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లా వెంకన్న భార్య స్వర్గీయ పుష్పలత 47వ జయంతి సందర్భంగా 100మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. దుప్పట్లు పంపిణి కార్యక్రమంలో కుమారుడు నల్లా మణిసాయిబ్రహ్మాజీ, కుమార్తె వెంకటసూర్యలక్ష్మీ, అల్లుడు ప్రశాంత్ కుమార్, మనుమడు శ్రీ యాన్స్ కార్తీక్, నల్లా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిగా కొమ్మిరెడ్డి సూరిబాబు బాధ్యతల స్వీకరణ





**కాకినాడ, పెన్ పవర్, జూలై 2:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో చేనేత మరియు జౌళి శాఖలో అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన కొమ్మిరెడ్డి సూరిబాబు గురువారం కాకినాడ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేనేత రంగ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు కృషి చేస్తానని సూరిబాబు తెలిపారు. పదోన్నతితో కాకినాడ జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సూరిబాబుకు అధికారులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏబీబీ యాక్సిలరేటర్ 2026 పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన ఏపీ నిట్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జులై 02 :**ఆసియా బ్రౌన్ బొవేరి (ఏబీబీ) సంస్థ ఆధ్వర్యంలో బెంగళూరులోని ఏబీబీ ఇన్నోవేషన్ సెంటర్లో ఇటీవల నిర్వహించిన ఏబీబీ యాక్సిలరేటర్ 2026 జాతీయ స్థాయి పోటీల్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విద్యా సంస్థల నుంచి 1600కు పైగా జట్లుతోపాటు మొత్తం 14 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఏపీ నిట్ విద్యార్థులు తమ ప్రాజెక్టుతో నిర్వాహకులను మెప్పించి ద్వితీయ స్థానాన్ని సాదించటంతోపాటు రూ 1.50 లక్షల నగదు బహుమతిని దక్కించుకుని నిట్ విద్యా సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ ప్రాజెక్ట్ నిర్వహణకు ఏపీ నిట్ ఎబ అసోసియేట్ డీన్ (ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ సెల్), ఆచార్యులు డాక్టర్ పెద్దపాటి శంకర్ టీమ్ మెంటర్ గా వ్యవహరించారు.

**విద్యార్థుల ప్రాజెక్టు వివరాలిలా....**

నిట్ విద్యా సంస్థలో మూడో సంవత్సరం చదువుతున్న సౌమ్య దీప్ దాస్, బి.కిసాన్ (ఈఈఈ), శివమ్ కుమార్ (మెకానికల్), ఆర్యన్ శ్యామ్ పిళ్లై (సీఎస్ఈ) బృందం కలిసి సమిష్టిగా బియాండ్ మానిటరింగ్ ఏఐ ఏజెంట్స్ ఫర్ రియల్టైమ్ పాడ్ రిసోర్స్ డిస్కవరీ అండ్ డిపెండెన్సీ మ్యాపింగ్ పేరుతో వినూత్న ప్రాజెక్టును రూపొందించారు. కృత్రిమ మేధస్సు ఆధారంగా క్లౌడ్ వాతావరణంలో పనిచేస్తున్న అతి చిన్న కంప్యూటింగ్ యూనిట్స్ వనరులను తక్షణమే గుర్తించటం, వాటి పరస్పర ఆధారిత సంబంధాలను విశ్లేషించటం కోసం ఈ ప్రాజెక్టును రూపొందించారు. విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ ఉన్న ఈ ప్రాజెక్టుతోనే సంస్థ నిర్వాహకులను మెప్పించి ద్వితీయ స్థానాన్ని, నగదు బహుమతిని గత నెల 26న ఏపీ నిట్ విద్యార్థులు అందుకోవటం విశేషం

**విద్యార్థులకు వెల్లువెత్తిన అభినందనలు**

బెంగళూరులో నిర్వహించిన ఏబీబీ యాక్సిలరేటర్ 2026 జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను, వారికి మెంటర్ గా వ్యవహరించిన ఆచార్యులు పెద్దపాటి శంకర్ ను ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, ఆయా విభాగాధిపతులు డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి, డాక్టర్ జి.సంతోష్ కుమార్, డాక్టర్ నగేష్ భట్టు, పలువురు ఆచార్యులు అభినందించారు. ఏపీ నిట్ ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేయటం అభినందనీయమని కొనియాడారు. వీరి స్ఫూర్తితో మిగిలిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఇలాంటి విజయాలు సాధించి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు సూచించారు.

## పాత కోటలో ఎల్పిజి పాయింట్






**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, జూలై 2 :** గుర్తేడు మండలంలో ఎల్పిజి వినియోగదారుల సౌకర్యార్థం పాతకోటలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

పోలవరం జిల్లా కలెక్టర్ సింగన్నకోట సందర్శనలో ప్రజల కోరిక మేరకు గుర్తేడు మండల ప్రజలకు ఎల్పిజి గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా చర్య తీసుకుంటామని ఇచ్చిన హామీ మేరకు పాతకోటలో ఎల్పిజి గోడౌన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే గ్యాస్ బుకింగ్, డెలివరీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా కొత్త ఎల్పిజి కనెక్షన్ కావలసినవారు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ లతో పాతకోట ఎల్పిజి పాయింట్ ను సంప్రదించాలన్నారు.

## పుష్కరాలపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి




**వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 2:** కూటమి ప్రభుత్వ పాలనలో నగరంలో అపరిశుధ్యం, మురికి కుప్పలు అధ్వానంగా మారాయని శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు విమర్శించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర అభివృద్ధి కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందుతుందని గొప్పలు చెప్తున్నారని, చిన్నపాటి వర్షానికే నగరం మురికి మయం అవుతుందని దేవా చేశారు. నగరంలో ఆ సాంఘిక కార్యకలాపాలు, జోరుగా సాగుతున్నాయని, వర్గాల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని ఆందోళన చెందారు. ఎమ్మెల్యేగా ఉండి భద్రతను పెంచుకోవాల్సింది పోయి గన్ లైసెన్స్ తీసుకోవడమే నగరంలో శాంతి భద్రతల పరిస్థితికి అర్థం పడుతుందని అన్నారు. చిన్న వర్షానికే నగరం జలమయమవడం కార్పొరేషన్ నిర్లక్ష్యమేనని, బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ బీసీ నాయకుడు పీతా రామకృష్ణపై పీడీ యాక్ట్ ప్రయోగించడం రాజకీయ కక్షసాధింపేనని ఆరోపించారు.గోదావరి పుష్కరాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, పనులపై ప్రజలకు శ్వేత పత్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రివర్ ఫ్రంట్ అందం పోయిందని పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కోట్ల రూపాయల సహాయం అందించామని తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు నందం గోపి పాల్గొన్నారు

## ఆర్యాపురం బ్యాంక్ పై ఆర్ బి ఐ సాప్ ఆంక్షలు ఎత్తివేత



- **డిజిటల్ యుగంలో క్లౌడ్ బేస్డ్ బ్యాంకింగ్ అమలు**
- **డిపాజిట్లు రూ.728 కోట్లు రుణాలు రూ.590 కోట్లు**
- **1995 మ్యాక్ చట్టం లోకి వెళ్ళేది లేదు**
- **మీడియా సమావేశంలో ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జులై 2:**గత రెండేళ్లుగా బ్యాంకు పాలకవర్గం , సిబ్బంది సమిష్టి కృషితో నష్ట నివారణ చర్యలు చేపట్టడంతో గత నాలుగు సంవత్సరాలుగా ఆర్యపురం బ్యాంక్ పై ఉన్న సాప్ ఆంక్షలు ఆర్.బి.ఐ గత ఏడాది మే నెలలో తొలగించిందని ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు తెలిపారు. 2019- 2024లో వైసిపి ప్రభుత్వ పాలకవర్గాలు బ్యాంకు అన్ని రకాలుగా దివాళ తీయించారని విమర్శించారు. ఎన్ పీ ఎ లు గణనీయంగా తగ్గాయని ఆర్థిక ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. ప్రజల ఆస్తుల పరిరక్షణ దృష్ట్యా తమ బ్యాంకు 1995 మాక్ చట్టంలోకి వెళ్ళేది లేదని ఆయన స్పష్టం చేశారు. గురువారం స్థానిక బ్యాంకు ప్రధాన శాఖలో మీడియా సమావేశంలో చల్లా శంకరావు మాట్లాడుతూ, బ్యాంక్ వ్యవస్థాపకుడు సర్వేపల్లి విశ్వేశ్వర ప్రసాద్ రావు పేరుమీద కల్పతరువు డిపాజిట్ పథకాన్ని అమలు చేయగా రూ .33.39 కోట్లు సేకరించామన్నారు. 2024 జూలైలో తాము బ్యాంకు పాలన బాధ్యతలు చేపట్టే నాటికి రూ. 678.41 కోట్లు డిపాజిట్లు ఉండగా, ఈ రెండేళ్లలోనూ తాము రూ.728.12 కోట్లకు పెంచామన్నారు. అదేవిధంగా రెండేళ్ల క్రితం రూ. 403 కోట్ల రుణాలు ఇవ్వగా తాము రూ. 590. 58 కోట్లు ఇచ్చామన్నారు. సర్ఫాసి చట్టం అమలు చేయడం వల్ల 2745 ఎన్ పి ఏ ఖాతాలను 489 కు తగ్గించగలిగామన్నారు. 2025 -2026 ఆర్థిక సంవత్సరానికి రూ.5.30 కోట్లు ఆదాయ పన్ను చెల్లించామన్నారు. ఈ రెండేళ్ల ఆర్థిక సంవత్సరంలో రూ. 26.59 కోట్లు నికర లాభం సాధించమన్నారు. ఈ డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నియంత్రణకు, బ్యాంకు డేటా బేస్ భద్రతకు ముంబై కి చెందిన క్లౌడ్ బేస్డ్ బ్యాంకింగ్ వ్యవస్థ అమలు చేస్తున్నామని, డెబిట్ కార్డు తీసుకున్న వారికి మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. సుమారు 99 వేల మంది బ్యాంకు సభ్యులకు 20 25 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 12 శాతం డివిడెంట్ రు. 1.99 కోట్లు పంపిణీ చేస్తామన్నారు. తనకు వచ్చే గౌరవ గౌరవ వేతనం రూ.6.30 లక్షల రూపాయలను 65 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. రంగబాబు ఈ బ్యాంకు ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు ఎనుమల రంగబాబు, తురకల నిర్మల, పిల్లి శ్యాము, బ్యాంకు సీఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు మరో అవకాశం...

**ఆప్షన్-3 మార్పుకు రేపటి వరకు గడువు పొడిగింపు**




**కూనవరం,పెన్ పవర్,జూలై2.** పోలవరం ప్రాజెక్టు గిరిజనయేతర నిర్వాసితులకు ఐటీడీఏ పిఓ శుభం నొక్వల్ ఆప్షన్ 3 గడువును ఒక రోజుకు పెంచారు.చింతూరు, కూనవరం,విఆర్ పురం మండలాల పిడిఎఫ్ ఆప్షన్-1 లేదా ఆప్షన్-2 నుంచి ఆప్షన్-3 వన్టైమ్ సెటిల్మెంట్కు మారేందుకు గడువును 03.07.2026 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు.లబ్ధిదారులు స్వయంగా ఐటీడీఏ చింతూరు హెల్ప్ డెస్క్ లేదా ఆర్అండ్ఆర్ అధికారికి సవరించిన ఫారం ఇవ్వాలి.ఈ గడువు తర్వాత ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబోమని పీవో స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ పథకంతో అభివృద్ధి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 2;** గ్రామీణ అభివృద్ధి దేశ అభివృద్ధికి పునాది అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గురువారం జీలుగుమిల్లి పంచాయతీ చంద్రమ్మ కాలనీలో వికాసిత్ భరత్ ,జి రామ్ జి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. కార్మికులతో కలిసి ఎమ్మెల్యే కొద్దిసేపు పనిచేశారు. పనులు నిర్వహణ ,వేతనాల చెల్లింపు, అవసరమైన సౌకర్యాలు పై అధికారులకు పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొండపల్లి ప్రసాదు, బండారు అనిల్, చిరి వెంకటేశ్వరరావు, నేలటూరి మోహన్, కురం వెంకటేశ్వరరావు , జనసేన నాయకులు రూప సత్యనారాయణ, సూరిశెట్టి మహేష్, ఉపాధి ఏపీవో జాన్ వెస్లీ ,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.ం

## ఘనంగా ప్రారంభమైన విబిజి రాంజీ పథకం





**వై రామవరం, పెన్ పవర్, జూలై 2 :** దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన వి బి జి రాంజీ ( వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ అజివికా మిషన్ (గ్రామీణ) మండలంలో ఘనంగా ప్రారంభం అయిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

మండలంలో గురువారం చవిటి దిబ్బలులో పెద్ద చెరువు పనిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి జాబు కార్డు దారుడు 125 రోజులు పని కల్పించడం జరుగుతుందని పని అడిగిన ప్రతి ఒక్కరికి 15 రోజులలో పనులు కల్పించాలని లేనియెడల నిరుద్యోగ భృతి చెల్లించడం జరుగుతుందని వేతనాలు చెల్లింపులు ఆలస్యం అయినా భృతి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో 318 రకాల పనులు చేపట్టుటకు అవకాశం ఉందని కోరుకున్న ప్రతి పని గ్రామ సభల ద్వారా ఆమోదం పొంది ఉండాలన్నారు. ఇకనుండి వేతనాలు మెటీరియల్ ఖర్చులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60 : 40 నిష్పత్తిలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పనులు జరిగే సమయములో 60 రోజులపాటు విరామం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే ఆనందరావు, కూటమి నాయకులు, ఏపీవో సాయిబాబా, వి బి జి రామ్ జి సిబ్బంది, వేతన దారులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీని వంద రోజుల నుండి 125 రోజులకు పెంపు



**కూనవరం,పెన్ పవర్,జూలై2.** మండలంలోని జగ్గవరం గ్రామంలో మడకం వెంకమ్మ పొలంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వి బి-జిఆర్ఏఎంజి)ను ఎంపీపీ పాయం రంగమ్మ ప్రారంభించారు.
ఎంజిఎన్ఆర్ఇజిఎస్ స్థానంలో వచ్చిన ఈ పథకంలో ఉపాధి హామీని 100 నుంచి 125 రోజులకు పెంచి,ఏపీలో కూలీ రూ.312కు పెంచారు.15 రోజుల్లో కూలి వేతన చెల్లింపులు,వ్యవసాయ సీజన్లో 60 రోజులు విరామం ఈ పథకం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రామారావు, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర, ఎంపీడీవో ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం, ఏపీఓ శ్రీకాంత్,గేద శ్రీను నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్లో నలుగురికి జైలు శిక్ష

**24 కేసులు నమోదు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూలై 2:** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నగర ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 24 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీఎస్పీ వై. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మందిపై కేసులు నమోదు చేశారు.
పట్టుబడిన వారిని సిటీ మొదటి ప్రత్యేక రెండో తరగతి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, నలుగురికి జైలు శిక్ష విధించారు. వీరిలో ఒకరికి ఏడు రోజుల జైలు శిక్ష, ఇద్దరికి మూడు రోజుల చొప్పున జైలు శిక్ష, మరొకరికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. మిగిలిన 20 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.2 లక్షల జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com